క్లుప్తంగా

నట్టల నివారణ మందులు పంపిణీ



కురవి: మండలంలోని అయ్యగారిపల్లి, సీరోలు మండలంలోని కాంపల్లి గ్రామంలో గురువారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందును ప్రారంభించినట్లు జిల్లా పశువైద్యాధికారి టి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాం చంద్రునాయక్, పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాన్యులకు న్యాయం

తొర్రూరు రూరల్: కాంగ్రెస్‌తోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అంతకుముందు గ్రామంలో కోడూరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న వేణుగోపాలస్వామి, శివాలయాల పునరుద్ధరణ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి, నాయకులు జాటోతు రవినాయక్, ధీకొండ మధుగౌడ్, నరేందర్‌రెడ్డి, లాక్యానాయక్, వెంకటాచారి, అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

చౌకబారు విమర్శలు మానుకోవాలి



తొర్రూరు: కాంగ్రెస్ నాయకత్వాన్ని చులకన చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకై కాంగ్రెస్ నాయకులు తొర్రూరులో రూ.లక్షల్లో చందాలు వసూలు చేశారని అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కందాడి అచ్చిరెడ్డి, సోమ రాజశేఖర్, దీకొండ శ్రీనివాస్, నలమాస సమ్మయ్య, బచ్చలి లక్ష్మణ్, రాంపెల్లి రవిలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

కొత్తగూడ: ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో బీజేపీ కార్యకర్తలు ఉద్యమించాలని బీజేపీ రాష్ట్ర రిసెర్చ్ పాలసీ నాయకుడు భుక్యా రాజు సూచించారు. మండలంలోని సాదిరెడ్డిపల్లిలో జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎలా ప్రచారం చేసుకుంటుందో ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా కేంద్రం నిధులు విడుదల చేస్తే రాష్ట్రం వాడుకుంటుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, మండల నాయకులు మునిందర్, భూపతి తిరుపతి, మధు, యాదగిరి మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

'తమ్మినేని'కి వినతి

డోర్నకల్: సీతారామా ప్రాజెక్ట్‌కు వినియోగిస్తున్న తమ భూములకు పరిహారం చెల్లించేందుకు సహకారం అందించాలని కోరుతూ బాధిత రైతులు గురువారం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం అందించారు. భూములను స్వాధీనం చేసుకుని నేటి వరకు పరిహారం అందించలేదన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కేసముద్రం: భూ వివాదంలో తమకు న్యాయం చేయాలంటూ ఓ మహిళా పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుల మందుతాగి, డబ్బాతో పీఎస్‌లోకి ప్రవేశించిన సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రంస్టేషన్ శివారు బడితండాకు చెందిన దేవ్లాకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మూడో కూతురు సంగీతను చెన్నరావుపేట మండలం ఎల్లాయిగూడెంకు చెందిన ఓ వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. కాగా సంగీత తండ్రి కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో సంగీతకు ఆస్తి విషయంలో సమీప బంధువులతో గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్ద మనుషుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో భూమి తమకు దక్కుతుందో లేదోనని ఆవేదనతో పీఎస్ బయట పురుగుల మందుతాగి పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశిస్తుండగా గమనించిన కానిస్టేబుల్‌లు ఆమెను 108లో మానుకోట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ నోడల్ ఆఫీసర్ రజిత



సమావేశంలో మాట్లాడుతున్న రజిత

మహబూబాబాద్ రూరల్: వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ నోడల్ ఆఫీసర్ ఎం.రజిత అన్నారు. నాబార్డు ఆదేశాల మేరకు మహబూబాబాద్ డీసీసీబీ బ్రాంచ్ ఆవరణలో గురువారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ. బ్యాంకు డిపాజిట్లపై ఖాతాదారులకు ఎక్కువ వడ్డీ రేటు చెల్లిస్తామన్నారు. రైతులు బ్యాంకు ఖాతాలు తెరవాలని, డైరీ, ట్రాక్టర్, పౌల్ట్రీ, హార్వెస్టర్, పీఎం ఈజీపీ రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, ఖాతాదారులు వారు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి రుణాలు పొందవచ్చని సూచించారు. ఈ సదస్సులో పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ నాయిని రంజిత్, పీఏసీఎస్ డైరెక్టర్ నలమాస విజయసుధాకర్, డీసీసీబీ మేనేజర్ సీహెచ్ మధుసూదన్, బ్యాంకు సిబ్బంది సందీప్, మంజుల, కార్తీక్, నరేష్, స్వప్న, పీఏసీఎస్ సీఈఓ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: ప్రతిఒక్కరు ఆర్థికంగా బలపడినపుడే అన్ని రంగాల్లో రాణిస్తారని, అందుకు డీసీసీ బ్యాంకు ఖాతాదారులకు కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నోడల్ ఆఫీసర్ రజిత అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం బ్యాంక్ మేనేజర్ జి. చైతన్య అధ్యక్షతన నాబార్డ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు, ఖాతాదారులకు వ్యవసాయ, అనుబంధ రుణాలు, నగదు రహిత లావాదేవీలు, డిపాజిట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కత్తి స్వామి, నూకల రాధికసురేందర్, సొసైటీ సీఈఓ రాజేష్, డైరెక్టర్లు యాకూపాష, నలమాస యాకయ మోహన్, రైతులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శివవర్మ

మహబూబాబాద్ అర్బన్: వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతిని వేధింపులకు గురి చేసి ఆత్మహత్యకు పాల్పడే విధంగా ప్రవర్తించిన సైఫ్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్‌ఎస్‌ఓ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివవర్మనాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిందితుడిన చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో బానోత్ తరుణ్, భూక్య సిద్ధూ, సందీప్, రాము, విష్ణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: కేఎంసీలో వేధింపులకు పాల్పడిన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ డిమాండ్ చేశారు. మానుకోట జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నందులాల్ మాట్లాడారు. సైఫ్‌కు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చరణ్, రాంబాబు, రవి, దిలీప్ పాల్గొన్నారు. కాగా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ మాట్లాడుతూ.. కేఎంసీలో విద్యార్థిని మానసికంగా వేధించిన సైఫ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చిందని చెప్పడానికి కంటివెలుగు కార్యక్రమం నిదర్శనమన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చూపవద్దని, ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కౌన్సిలర్ మార్నెని వెంకన్న, ఖలీల్, కిరణ్, రఘు, అమీర్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని విస్సంపల్లి గ్రామ సర్పంచ్ విద్యుల్లత అన్నారు. గురువారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు.

కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి



ఆకేరు బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్: సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామ సమీపంలోని ఆకేరువాగుపై నిర్మించిన బ్రిడ్జితో పాటు జెడ్పీ స్కూల్ మార్గంలో రోడ్డును గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. జెడ్పీ స్కూల్ రోడ్డు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ముల్కలపల్లి, ఫకీరాతండా సర్పంచులు జవ్వాది రాంప్రసాద్, గుగులోత్ సునిత, ఎంపీటీసీ సంజాల నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లెల్లో మహర్దశ చోటుచేసుకుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలం భూక్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బోడతండాలో సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మరోసారి బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారత, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ భూక్య సేవ్యానాయక్, ఎంపీటీసీ భూక్య జ్యోతిరాంమూర్తి నాయక్, భూక్య కిషన్‌నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బజ్జూరి జ్యోత్స్న వెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉప సర్పంచ్ దూదిమెట్ల లింగన్న, బీఆర్‌ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, గుగులోత్ రవినాయక్, వీరమల్లు, నాగన్న, శరత్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

దంతాలపల్లి: ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మరిపెడ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శోభన్‌బాబు అన్నారు. గురువారం దంతాలపల్లి మండలకేంద్రంలో ఇన్‌చార్జ్ మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్‌తో కలిసి పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను తంగలో తొక్కి రిజిస్టర్‌లో తప్పడు లెక్కలు చూపుతూ, ఎలాంటి రశీదులు లేకుండా రైతులకు రూ. 300లకు యూరియ బస్తాలను విక్రయించిన మణికంఠ దుకాణంలో 3.11లక్షల విలువ చేసే మందు బస్తాలను, అన్నపూర్ణ దుకాణంలో రూ.70 వేల విలువ చేసే మందుబస్తాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, దీక్షిత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కేసముద్రం: మండలంలోని కేసముద్రంవిలేజ్ జెడ్పీఎస్‌ఎస్, మహముద్‌పట్నంలోని కేజీబీవీలో రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నీలిమా, బండారు నరేందర్, గైడ్ టీచర్‌లు దుర్గాలక్ష్మీ, రాధిక, నాగమణి, జ్యోతి, సత్యనారాయణ, పద్మలత పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవాల పోస్టర్‌ను ప్రధానోపాధ్యాయుడు ఆంగోత్ లక్ష్మా ఆవిష్కరించారు. అరుణ, కృష్ణమాచారి, అమీన్, అక్బర్, స్వామి, రమాదేవి, రాధిక పాల్గొన్నారు.

కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో గురువారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు రాష్ట్రీయ సప్తాహ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

పేదింటి బిడ్డకు పెద్దజబ్బు

- నరాల బలహీనత, ఇన్‌ఫెక్షన్‌తో దెబ్బతిన్న రెండు కాళ్లు
- నడవలేని దయనీయ స్థితిలో చిన్నారి
- ఆదుకోవాలని వేడుకోలు

దీన గాథ



శివాని కాళ్లకు సోకిన వ్యాధిని చూపుతున్న తల్లి సరిత

కేసముద్రం: బుడిబుడి అడుగులు వేస్తూ ఇంట్లో సందడిగా తిరగాల్సిన వయస్సులో ఓ చిన్నారి రెండు కాళ్లకు పెద్ద జబ్బు వచ్చింది. నరాల బలహీనత వ్యాధితో పాటు కాళ్లకు ఇన్‌ఫెక్షన్ కావడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. ఓవైపు ఇంటిపెద్ద దిక్కు భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, చేతిలో చిల్లిగవ్వలేకపోవడంతో కూతురికి వైద్యం చేయించలేక ఆ తల్లి సతమతవుతుంది. ఈ దయనీయ సంఘటన మండలంలోని బేరువాడ గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న, సరిత దంపతులకు కుమారుడు సిద్ధూ, కూతురు శివాని ఉన్నారు. ఆరు ఏళ్ల వయసు కలిగిన శివానికి కొంతకాలంగా నరాల బలహీనత వ్యాధితోపాటు, కాళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో రెండు కాళ్లు వంకరపోయి, ఎడమకాలికి ఇన్‌ఫెక్షన్ ఎక్కువ కావడంతో కాలికి రంధ్రం పడింది. ప లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స అందించినా జబ్బు నయం కాలేదు. ఈ క్రమంలో 6 నెలల క్రితం భర్త వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబం కూతురికి మెరుగైన వైద్యం చేయించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంది. మొదట పుట్టిన కూతురు కూడా ఇదే వ్యాధి సోకి మూడేళ్ల వయసులో మృతిచెందింది. దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు వారి దీనగాథను సోషల్‌మీడియాలో పోస్టు చేశారు.

సంఘటితంగా పోరాటం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: తెలంగాణలో మాదిగలకు రావాల్సిన న్యాయమైన వాటా సాధించేందుకు సంఘటితంగా పోరాటం చేయాలని మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొంగర శంకర్, సీనియర్ న్యాయవాది కొప్పుల శంకర్, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దర్శనం రామకృష్ణ అన్నారు. దండోరా రాష్ట్ర మహాసభలు ఈ నెల 27, 28 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనున్నాయి. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద గురువారం చలో ఖమ్మం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటం చేయడమే మార్గమని మాదిగ హక్కుల దండోరా భావిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు మహంకాళి మల్లయ్య, తప్పెట్ల వీరన్న, హుస్సేన్ నాయక్, గద్దల కృష్ణ, వడకల సాయిచందర్, దాసరి అంబరీష పాల్గొన్నారు.

రాష్ట్రంలో కుటుంబ పాలన



జోడో యాత్రలో పాల్గొన్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: రైతులు, పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ మండలంలో గురువారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభించారు. మండలంలోని అయోధ్య, ముడుపుగల్, భజనతండాలో కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలకు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ మురళీనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని, స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ప్రకటిస్తే బీఆర్‌ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చి తమ స్వలాభం కోసం కుటుంబ పాలన చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరం ప్రకాశ్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్, చలమల్ల నారాయణ, స్వర్ణలత, విజయలక్ష్మీ, మిట్టకంటి రాంరెడ్డి, పోతురాజు రాజు, రవీందర్, ఉపేందర్, దుండి శ్రీనివాస్, గంధసిరి శ్రావణ్, సురేష్, వీరేందర్, ఓంజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పిడుగు కేతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు గురువారం బాధిత కుటుంబాన్ని సందర్శించి రూ.10,500 ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, కిరణ్, రవిందర్, ఉపేందర్, చంటి, అశోక్, రమేష్, మజీద్, మురళి, శ్రీకాంత్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పగిడిపాల బుచ్చయ్య(50) ఇటీవల అకాల మృతి చెందగా చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం రూ. 5 వేలు ఆర్థికసాయం అందించారు. సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రశాంత్ గౌడ్, విజయ్ గౌడ్, మహేష్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌పై విచారణ

గూడూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆర్డీఓ కొమురయ్య, తహసీల్దార్‌పై గత నవంబర్ నెలలో నవతెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై విచారణ చేశారు. రామన్ననాయక్ చేసిన 20 అంశాల్లో ఏ ఒక్కదానికి ఆధారాలు చూపలేదన్నారు.

నేడు సంత్ సేవాలాల్ జయంతి

మరిపెడ రూరల్: నేడు (శుక్రవారం) మరిపెడ మండలం కేంద్రం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సంత్ సేవాలాల్ మహారాజ్ 184వ జయంతి ఉత్సవాలు, భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు గుగులోత్ భరత్, జాటోతు బాలాజీ తెలిపారు. ఈ మేరకు గురవారం ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సంక్షిప్తం

గ్రామ కమిటీల ఎన్నిక

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి, బేరువాడ గ్రామాల్లో అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల కన్వీనర్ పోలెపాక నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాళ్లపూసపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గొడిశాల వెంకన్న, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులను ఎన్నుకున్నారు. బేరువాడ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా లింగాడపు నవీన్, ప్రధాన కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



పెద్దవంగర: ఎన్నో హామీలు ఇచ్చి.. వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం మండలంలో కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

కేంద్ర పథకాలతోనే గ్రామాల అభివృద్ధి

దంతాలపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దాట్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

కేసీఆర్ పాలనకు అంతం పలకాలి

గూడూరు: సీఎం కేసీఆర్ పాలనకు అంతం పలికినపుడే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని రాజనపల్లి, గోవిందాపురం, మర్రిమిట్ట గ్రామాలలో గురువారం ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించారు.

తోకబోడు తండాకు సీసీ రోడ్డు నిర్మాణం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని దామ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తోకబోడు తండాకు సీసీరోడ్డు నిర్మాణ పనులను బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బానోత్ దామునాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షలు నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ మీరా, ఉప సర్పంచ్ కల్యాణి, మోహన్ పాల్గొన్నారు.

ప్రయోగాలపై ఆసక్తి పెంచుకోవాలి

గూడూరు: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని హెచ్‌ఎం చీర భిక్షపతి అన్నారు. మండలంలోని తీగలవేణి జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

దివ్యాంగుల ప్రజావాణి వాయిదా

మహబూబాబాద్: నేడు నిర్వహించనున్న దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం అని వార్యకారణాలతో వాయిదా వేసినట్లు ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమాధికారి నర్మద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో గురువారం పలువురు క్రీడాకారులకు సర్పంచ్ నీలం యాకయ్య టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాకమూర్తి, శ్రీను, యాకయ్య, నాగయ్య పాల్గొన్నారు.

పార్కులతో ఆహ్లాదం



పార్క్‌ను ప్రారంభిస్తున్న అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ నీరజారెడ్డి

మహబూబాబాద్: ఆహ్లాదం కోసం, పిల్లలు ఆడుకోవడానికి పార్కులు అవసరమని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్‌సారథిరెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులోని గ్రీన్ ల్యాండ్ స్థలంలో చిల్డ్రన్స్ మినీ పార్క్‌ను ఏర్పాటు చేయగా గురువారం అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ నీరజారెడ్డిధర్మన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ల్యాండ్‌ల పరిరక్షణలో భాగంగా పార్క్‌ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 36వ వార్డును ఆదర్శ వార్డుగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాం, ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



మెటీరియల్ పంపిణీ చేస్తున్న దేవ్‌సింగ్

గంగారం: మండలంలోని కేజీవీబీ కళాశాలలో విద్యార్థులకు ఎంసెట్, నీట్ మెటీరియల్‌ను ప్రజా సేవకులు దేవ్‌సింగ్ గురువారం పంపిణీ చేశారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు సుజాత అధ్యక్షతన సమావేశంలో దేవ్‌సింగ్ మాట్లాడుతూ వ్యవస్థ మార్పు కోసం అహర్నిషలు కృషి చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి సమాజ మార్పు కోసం భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్‌రెడ్డి, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న అధికారులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామంలో తొర్రూర్ ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు క్వింటాళ్ల నల్ల బెల్లం, స్వాధీనం చేసుకొని 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబాతో సంబంధం ఉన్న ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసి మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో తొర్రూర్ ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు మధువర్మ, తిరుపతి, సిబ్బంది సంజీవరావు, శ్రావణ్, వెంకటేశ్వర్లు, పాషా వీరమల్లు పాల్గొన్నారు.